

ప్రజా న్యూస్

— నెట్‌వర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 177,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శుక్రవారం, తేదీ : 30-10-2026

ఓటర్లకు అండగా నిలవండి..
వైఎస్సార్‌సీపీ శ్రేణులకు జగన్ పిలుపు



- కూటమి ప్రభుత్వం, అధికార యంత్రాంగం వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
- ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రాష్ట్రంలో ఎన్నడూ చూడని దారుణాలు జరిగాయని ఆరోపించారు.

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ నాయకులు,

పోలీసుల లాఠీలకు భయపడొద్దు- నవంబర్1న ర్యాలీకి తరలిరండి: ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు



ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

ఢిల్లీ : నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాదని, ఈ దేశ ఆత్మ కోసం చేస్తున్న ప్రదర్శనగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. "చలో దిల్లీ రాంలీలా మార్చ్, ఇది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, ఓటు చోరీని అరికట్టడానికి, రాజ్యాంగాన్ని రక్షించడానికి చేపట్టిన పాదయాత్ర. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీది కాదు, ఇది భారతదేశ ఆత్మ పాదయాత్ర. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్‌లతో మిగతా..2లో

నెహ్రూ, ఇందిరా గాంధీకి ఇచ్చినప్పుడు
ప్రధాని మోదీకి కూడా భారతరత్న ఇవ్వాల్సిందే

- 25 ఏళ్ల ప్రజాసేవకు దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇవ్వాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ డిమాండ్ చేశారు.
- నెహ్రూ, ఇందిరాగాంధీలకు ఇచ్చినప్పుడు మోదీకి ఎందుకివ్వకూడదని ప్రశ్నించారు.



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేయాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ డిమాండ్ చేశారు. దేశానికి ఆయన చేసిన అంకితభావం, నిస్వార్థ సేవకు గుర్తింపుగా ఈ పురస్కారం ఇవ్వాలని ప్రతిపాదించారు. నెహ్రూ, ఇందిరా గాంధీలకు భారతరత్న ఇచ్చినప్పుడు, గత 25 ఏళ్లుగా ప్రజాసేవకు అంకితమైన మోదీకి కూడా ఇవ్వాలని కోరారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో సాహ్నీ ఈ వ్యాఖ్యలు చేశారు.

76 చిత్రాలతో ప్రదర్శనను

ప్రధాని మోదీ ప్రజాసేవలో

రైతులను గౌరవించాలి



- ఒక రైతు అనుభవాలను ఇతర రైతులు స్వీకరిస్తారు– శాస్త్రవేత్తల సూచనలకంటే రైతు సలహాలే గొప్పవి
- రైతుల్ని సన్మానించడమంటే మనల్ని మనం సన్మానించుకున్నట్లే
- రాష్ట్రంలో ఎల్నినో పరిస్థితులు
- ధైర్యం చెప్పాల్సిన ప్రభుత్వం భయపెడుతోంది
- కిసాన్ మహారాజ్ అవార్డుల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు

తెలంగాణలో డేటా సెంటర్లకు ప్రత్యేక
అగ్నిమాపక భద్రతా మార్గదర్శకాలు జారీ

- రాష్ట్రంలోని డేటా సెంటర్లకు ప్రత్యేక అగ్నిమాపక భద్రతా మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీచేసింది.
- డేటా సెంటర్లలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.
- ఫైర్ ఎన్ఓసీ దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారానికి కొత్త నిబంధనలు విధించింది.



హైదరాబాద్, అక్టోబరు 29 : రాష్ట్రంలోని డేటా సెంటర్లకు ప్రత్యేక అగ్నిమాపక భద్రతా మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీచేసింది. డేటా సెంటర్లలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఫైర్ ఎన్ఓసీ దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారానికి కొత్త నిబంధనలు విధించింది. నవంబర్ 6వ తేదీ నుంచి సమర్పించే తాత్కాలిక ఫైర్ ఎన్ఓసీ దరఖాస్తులకు కొత్త మార్గదర్శకాలు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేసింది. సర్వర్లు, బ్యాటరీలు, యూపీఎస్, ట్రాన్స్‌ఫార్మర్ల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. డేటా సెంటర్లలో ఫైర్ అలారాలు, అగ్నిమాపక వ్యవస్థలు తప్పనిసరి చేసింది. టెక్నికల్ విభాగాల్లో వాటర్ మిస్ట్ లేదా క్లీన్ ఏజెంట్ గ్యాస్ ఫైర్ సప్రెషన్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిప్రమాద వ్యాప్తిని అడ్డుకునే విభజనలు, అత్యవసర మార్గాలు, అగ్నిమాపక నీటి నిల్వలు తప్పనిసరి చేసింది. మండే స్వభావం ఉన్న ప్యాకింగ్ సామగ్రి, వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఫైర్ సేఫ్టీ వ్యవస్థలను భవన నిర్వహణ, అత్యవసర స్పందన వ్యవస్థలతో అనుసంధానం చేయాలని సూచించింది. భద్రతతో పాటు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించింది. కీలక డిజిటల్, మౌలిక సదుపాయాల రక్షణ, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సన్నద్ధతే లక్ష్యమని తెలంగాణ సర్కార్ స్పష్టం చేసింది.

పానీ" పేరుతో ప్రత్యేక యాప్ ను
ఆవిష్కరించిన జలమండలి

నీటి వృథాపై ఫిర్యాదు చేయండిలా

- హైదరాబాద్ లో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేలా జలమండలి చర్యలు చేపట్టింది.
- నగరపౌరుల్ని భాగస్వామ్యం చేస్తూ సరికొత్త ఉద్యమానికి జలమండలి శ్రీకారం చుట్టింది. "పానీ" యాప్ ను అందుబాటులోకి తెచ్చింది.



హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి సరికొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. నగర పౌరులను వాటర్ వారియర్స్‌గా ఆ ఉద్యమంలో భాగస్వాములను చేస్తూ ' పేరుతో ప్రత్యేక యాప్‌ను విడుదల చేసింది. హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జలమండలి కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డితో కలిసి పానీ యాప్ ను ఆవిష్కరించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు తాగునీటి ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించేలా జలమండలి యాప్‌ను తీర్చిదిద్దింది. నీటిని వృథా చేసే వారిపై ఫిర్యాదు చేయడంతో పాటు వీడియోలు, ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా నేరుగా సంబంధిత యజమానికి తన నల్లా బిల్లులో జరిమానాలను విధించనుంది.

తిరుమలలో నీటి కొరత లేదు: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమలలో 150 రోజులకు సరిపడా నీటి నిల్వలు

వర్షాలు ఆలస్యమైనా ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు

డ్యామ్‌లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

నీటి భద్రతకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడి

సీఎం చంద్రబాబు దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు వెల్లడి

తిరుపతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక భరోసా ఇచ్చింది. కొండపై రానున్న 150 రోజుల వరకు తాగునీటికి ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేసింది. వర్షాలు ఆలస్యమైనప్పటికీ, భక్తులకు నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ఠమైన ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. మిగతా..2లో

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్.. తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!



కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్

అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ

కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. మిగతా..2లో

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో
ముమ్మరంగా పునరుద్ధరణ పనులు



- రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పట్టణాల్లో పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది.
- తుఫాను అనంతర పరిస్థితులపై మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ అధికారులతో ఉన్నత స్థాయి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

అమరావతి,అక్టోబర్ 29: రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పట్టణాల్లో పరిస్థితులను

పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని
సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- రేంబెల్స్ పై వెంటనే వేటు వేయండి: చంద్రబాబు ఆదేశం
- ఎన్డీఏ రెబల్ అభ్యర్థులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశం
- అభ్యర్థులను కాకుండా ఎన్డీఏను చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



అమరావతి : పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి మిగతా..2లో

అర్నబ్ తుపాను అనంతర చర్యలు..
రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!



- అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల వేగవంతం
- అంటువ్యాధుల నివారణకు పవన్ కల్యాణ్ ఆదేశాలు
- 9 జిల్లాల నుంచి 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి ఆపద తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

మొదటి పేజి తరువాయి

పాత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలను కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

అర్నబ్ తుపాను అనంతర చర్యలు..

రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను వేగంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 9 జిల్లాల నుంచి మొత్తం 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటాయి. అదేవిధంగా, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక వాటర్ టెస్టింగ్ బృందాలను కూడా రంగంలోకి దించారు. నీటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా నివారించడం, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంపై ఈ బృందాలు దృష్టి సారిస్తాయి.

తిరుమలలో నీటి కొరత లేదు

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

గురువారం ఆయన టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తిరుమలకు నీటిని సరఫరా చేసే ప్రధాన జలాశయాలను పరిశీలించారు. గోగర్భం, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార డ్యామ్‌లలో నీటి నిల్వలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ, "ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు సుమారు 150 రోజులకు సరిపోతాయి. ఒకవేళ వర్షాలు ఆలస్యమైనా నీటి కొరత రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం" అని వివరించారు. ఇటీవల ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చైర్మన్ వెల్లడించారు. వర్షాలు సకాలంలో కురుస్తాయని, నీటి సమస్య ఉండదనే విశ్వాసాన్ని సీఎం వ్యక్తం చేశారని నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కల్యాణి డ్యామ్‌తో పాటు ఇతర మార్గాల ద్వారా నీటి సరఫరాను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరుమలలో నీటి భద్రతకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందులో భాగంగా డ్యామ్‌లలో పూడికతీత (డ్రెడ్జింగ్), చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నీటి లీకేజీల నివారణ, నీటి సరఫరా వ్యవస్థ ఆటోమేషన్ వంటి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. లక్షలాది మంది శ్రీవారి భక్తులకు నిరంతరాయంగా, స్వచ్ఛమైన నీటిని అందించడమే తమ బాధ్యత అని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

ఓటర్లకు అండగా నిలవండి..

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు జగన్ పిలుపు

శ్రేణులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం, అధికార యంత్రాంగం మైఖిరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రాష్ట్రంలో ఎన్నడూ చూడని దారుణాలు జరిగాయని ఆరోపించారు. పోలీసుల అండదండలతో తమ పార్టీ అభ్యర్థులపై దాడులకు తెగబడ్డారని, రిటర్నింగ్ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఏజెంట్లుగా వ్యవహరించారని మండిపడ్డారు. నామినేషన్ పత్రాలను చింపివేయడం, ఫోర్జరీ సంతకాలతో విత్‌డ్రా చేయించడం, బి-ఫారాలను మాయం చేయడం వంటి అక్రమాలకు పాల్పడి ఏకగ్రీవాలంటూ ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. నామినేషన్ల సమయంలోనే ఇన్ని అక్రమాలు, రిగ్గింగ్‌లు చూశామని, రాబోయే పోలింగ్ రోజున కూడా గతంలో జరిగినటువంటి ఘటనలే మళ్లీ జరిగే సూచనలు కనిపిస్తున్నాయని పార్టీ శ్రేణులను హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని జగన్ పిలుపునిచ్చారు. మన ఓటర్లను సురక్షితంగా పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సమస్యలు, అక్రమాలు ఎదురైనా వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకురావాలని, లీగల్ సెల్ సహాయంతో చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తప్పులు చేసిన అధికారులను, నాయకులను భవిష్యత్తులో తప్పనిసరిగా చట్టం ముందు బోనులో నిలబెడతామని, వారికి వడ్డీతో సహా చెల్లింపులు ఉంటాయని హెచ్చరించారు.

పానీ" పేరుతో ప్రత్యేక యాప్ ను ఆవిష్కరించిన జలమండలి - నీటి వృథాపై ఫిర్యాదు చేయండిలా

ప్రతి ఇళ్లు, అపార్ట్ మెంట్ లో ఇంకుడుగుంతలు ఉండాలి

నీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే యాప్ ను తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమాజం బాగుండాలనుకునే ప్రతివ్యక్తి నీటి వృథాను అరికట్టాలన్నారు. హైదరాబాద్ లో భారీ వర్షాలు పడినప్పుడు వరదా జలసంరక్షణ చేయట్లేదన్నారు. నీటిని దుర్వినియోగం చేసిన వారికి జరిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు. భూగర్భజలాలు పెంచుకునే అవసరం, బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఇళ్లు, అపార్ట్ మెంట్ లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

'సేవ్ వాటర్ వాలంటీర్'కు సీఎంతో బ్రేక్ ఫాస్ట్!

ప్రతి పౌరుడు 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకునేందుకు జలమండలి అవకాశం కల్పించినట్లు పొన్నం ప్రభాకర్ అన్నారు. బాగా పనిచేసిన వాలంటీర్‌కు సీఎంతో బ్రేక్‌ఫాస్ట్ లేదా లంచ్ మీట్ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి రోజుకు 100 ఎంజీడీ నీళ్ల లోటు ఉందని, వివిధ జలాశయాల నుంచి 60 ఎంజీడీల నీళ్లను సర్దుబాటు చేస్తున్నామన్నామని జలమండలి తెలిపింది. సరఫరాలో కేవలం 40 ఎంజీడీల నీళ్ల లోటు మాత్రమే ఉందని తెలిపారు. నీళ్లను వృథా చేయొద్దని హైదరాబాద్ ప్రజలను కోరుతున్నామన్నారు.' యాప్ ద్వారా పౌరులు స్వచ్ఛందంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. నీటిని వృథా చేసిన వారికి జరిమానా విధిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. నీరు పొదుపుగా వాడుకోవటంపై ప్రజల్లో అందరూ అవగాహన కల్పించాలని సూచించారు.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..

తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా పునరుద్ధరణ పనులు

మొదటి పేజి తరువాయి

సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. తుఫాను అనంతర పరిస్థితులపై మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ అధికారులతో ఉన్నత స్థాయి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈసీ ప్రభాకర్ సహా పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 8 జిల్లాల పరిధిలోని 10 మున్సిపాలిటీల్లోని 85 ప్రాంతాలు తుఫాను వల్ల తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. అయితే, ప్రభుత్వ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించి ఇప్పటివరకు ఏడు మున్సిపాలిటీల పరిధిలోని 71



ప్రాంతాల్లో జనజీవనాన్ని పూర్తిగా సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రోడ్లపై అడ్డంగా పడిన చెట్లు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలను ఇప్పటికే పూర్తిగా తొలగించి రాకపోకలను పునరుద్ధరించినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా జనరేటర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నీటిని సరఫరా చేస్తున్నామని వివరించారు. ఈ నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారాయణ గట్టిగా ఆదేశించారు. ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని సూచించారు. అలాగే ఇవాళ వీధి దీపాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్లను మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు.

నెహ్రూ, ఇందిరా గాంధీకి ఇచ్చినప్పుడు ప్రధాని మోదీకి కూడా భారతరత్న ఇవ్వాల్సిందే

మొదటి పేజి తరువాయి

25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'మన్ కీ బాత్' థీమ్ తో ఏర్పాటు చేసిన 76 చిత్రాల ప్రదర్శనను అమిత్ షా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విక్రమ్‌జిత్ సాహ్నీ, మోదీని ఆకర్షణీయమైన నాయకుడిగా అభివర్ణించారు. గత రెండున్నర దశాబ్దాలుగా దేశానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్ఠను పెంచడంలో మోదీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. జీ20, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ సదస్సుల్లో భారత్ ప్రాధాన్యాన్ని పెంచారని తెలిపారు.

మోదీ సేవలకు గుర్తింపుగా భారతరత్న

"ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25 సంవత్సరాల అచంచలమైన అంకితభావానికి, నిస్వార్థ సేవకు గాను భారతరత్న పురస్కారానికి అర్హులని నేను గట్టిగా నమ్ముతున్నాను. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు మోదీ అద్భుతమైన ప్రస్థానాన్ని ఈ ప్రదర్శన ఘనంగా జరుపుకుంటోంది. హోం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభించిన 'మన్ కీ బాత్' అనే ఒక చిత్రకళా ప్రదర్శనకు ఆతిథ్యం ఇవ్వడం మాకు గౌరవంగా ఉంది. 76 చిత్రాలు. 25 సంవత్సరాల నిస్వార్థ సేవ. భారతదేశాన్ని మార్చిన ఒక అసాధారణ ప్రయాణం."

విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నా, బీజేపీ రాజ్యసభ సభ్యుడు

ప్రజా భాగస్వామ్యానికి 'మన్ కీ బాత్' వేదిక

ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రాధాన్యాన్ని వివరించారు. దిల్లీలో వరల్డ్ పంజాబీ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ చిత్ర ప్రదర్శనలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా చర్చా కార్యక్రమంగా పేరొందిన 'మన్ కీ బాత్' ప్రజా భాగస్వామ్యంతో దేశ నిర్మాణం ఎలా సాధ్యమవుతుందో చూపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారానికి దూరంగా ఉంటూ సమాజానికి సేవ చేస్తున్న ఎంతోమంది అజ్ఞాత వ్యక్తులను ప్రజలకు పరిచయం చేశారని అమిత్ షా పేర్కొన్నారు. సమాజంలో మంచి మార్పుల కోసం కృషి చేస్తున్నవారిని గుర్తించి, వారి సేవలకు ప్రాధాన్యం కల్పించారని తెలిపారు.

ప్రధాని మోదీ ప్రజాసేవపై లఘుచిత్ర ప్రదర్శన

'మన్ కీ బాత్' ద్వారా అనేక సామాజిక అంశాలను ప్రజా ఉద్యమాలుగా మార్చారని అమిత్ షా వివరించారు. 'కుమార్తెను



కాపాడండి, చదివించండి', ఖాదీ వినియోగం, పరిశుభ్రత, నీటి సంరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడిందని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రజలను సామాజిక బాధ్యత వైపు నడిపించడంతో పాటు దేశ నిర్మాణంలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా అమిత్ షా కళాకారుడు మంజిత్ సింగ్‌ను సత్కరించారు. అనంతరం దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధుతో కలిసి చిత్ర ప్రదర్శన గ్యాలరీని సందర్శించారు. అలాగే పలు లఘుచిత్రాన్ని కూడా ప్రదర్శించారు. ఈ చిత్రాలు మోదీ ప్రజాసేవలో 25 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేస్తూ, ఆయన రాజకీయ ప్రస్థానం, సామాజిక కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన కార్యక్రమాలను చిత్రాల రూపంలో ప్రదర్శించారు.

పోలీసుల లాఠీలకు భయపడొద్దు- నవంబర్ 1న ర్యాలీకి తరలిరండి: ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు

మొదటి పేజి తరువాయి



విసిగిపోయిన ప్రజలందరూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకునేవారు, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారందరూ రావాలి. పోలీసులు, లాఠీల గురించి భయపడకండి. కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు. మాతో కవాతు చేయండి. రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించడానికి మనం కలిసి నడుద్దాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది దేశం కోసం జరుగుతున్న యాత్ర, ఇది మీ యాత్ర. మీరందరూ రండి మనమందరం కలిసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. భారతదేశంపై దాడి జరుగుతోందని, భావ వ్యక్తీకరణపై, ఆలోచనలపై, దాడి జరుగుతోందని మీరు భావిస్తే రాజకీయలతో సంబంధం లేకుండా వచ్చి మాతో చేరండి. ఇది ఒక అద్భుతమైన యాత్ర కానుంది. ఇది మన దేశ ఆత్మను కాపాడేందుకు జరుగుతున్న యాత్ర."

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

ఖర్గే నివాసంలో ఇండీ కూటమి నేతల మీటింగ్

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండీ' కూటమికి చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. ఖర్గేతో పాటు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, గౌరవ్ గొగోయ్ సహా ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. శుక్రవారం జరగబోయే 'మాక్ పార్లమెంట్'తో పాటు ర్యాలీ ఏర్పాట్లపై చర్చించారు. మాక్ పార్లమెంట్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై ప్రతీకాత్మకంగా 'అభిశంసన' ప్రక్రియను చేపట్టాలని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ కార్యకలాపాల తరహాలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం ప్రక్రియ ఒక పార్లమెంటు సమావేశంలా ఉంటుందని, ఇందులో అధికార, ప్రతిపక్షాలు ఉంటాయని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 40 మంది వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ 'మాక్ పార్లమెంట్' తర్వాత నవంబర్ 1న భారీ బహిరంగ సభ (ర్యాలీ) జరగనుంది. అనేది దేశంలోని మెజారిటీ వర్గాల ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును లాక్కోవడానికి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా పన్నిన ఒక 'కుట్ర' అని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ కుట్రను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అమలు చేశారని విమర్శించింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి వైదొలగాలని,ను నిలిపివేయాలని, ఈసీఐనెట్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఎస్ఐఆర్ పూర్తయిన లేదా కొనసాగుతున్న కనీసం ఆరు రాష్ట్రాల్లో, ఇప్పటివరకు గుర్తించిన అనుమానిత విదేశీయుల సంఖ్య సుమారుగా 1,600 మంది ఓటర్లతో పోలిస్తే చాలా తక్కువ అంటూ పేర్కొన్న మీడియా నివేదికను పోస్ట్ చేశారు.

రైతులను గౌరవించాలి

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, అక్టోబర్ 29 : ఉత్తమ రైతులను గుర్తించడం, వారిని గౌరవించడం, వారి అనుభవాలను ఇతర రైతులకు తెలియజేయడం చాలా అవసరం అని బీఆర్ఎస్ ఎల్పీ ఉప నాయకుడు హరీష్ రావు అన్నారు. ఒక రైతు తన అనుభవంతో మంచి పంట పండించి లాభాలు పొందుతున్నప్పుడు పక్కనున్న రైతులు కూడా ఆ పద్ధతులను చాలా సులభంగా స్వీకరిస్తారన్నారు. అందుకే ఈరోజు ఇక్కడికి వచ్చిన మీరందరూ ఒక్కొక్కరు ఒక్కో పంటలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఉత్తమ రైతులుగా ఈ అవార్డులు అందుకోబోతున్నారంటూ అభినందించారు. శిల్ప కళా వేదికలో గురువారం నిర్వహించిన కిసాన్ మహారాజ్ అవార్డ్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఈరోజు ఒక సైంటిస్ట్ చెప్పినా, ఒక వ్యవసాయ శాఖ అధికారి చెప్పినా కొన్నిసార్లు రైతులు అంత త్వరగా కొత్త పద్ధతులను స్వీకరించకపోవచ్చు.. కానీ పక్క గ్రామంలో ఒక రైతు అద్భుతంగా పంట పండించి మంచి లాభాలు పొందుతున్నాడంటే ఆయనను చూసి మిగతా రైతులు చాలా త్వరగా నేర్చుకుంటారంటూ తన అనుభవాన్ని వివరించారు. తమ ప్రాంతంలో రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు పెట్టాలని తను చాలా ప్రోత్సహించాను.. మన ప్రాంతం కూడా ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా మారిందని, కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత చెరువులు, చెక్‌డ్యామ్‌లలో నీరు చేరడం వల్ల వాతావరణంలో తేమ పెరిగిందని, ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులకు సూచించాను.. మొదట్లో చాలామంది తటపటాయించారు.. కానీ కొంతమంది రైతులు ముందుకొచ్చి ఆయిల్ పామ్ సాగు ప్రారంభించారు.. ఇప్పుడు ఆ రైతులకు పంట రావడం మొదలైంది.. వారు ఫలితాలు పొందడం చూసిన తర్వాత మిగతా రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుకు ముందుకొస్తున్నారని చెప్పారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే రైతులందరూ మాకు ఆయిల్ పామ్ మొక్కలు కావాలి.. తాము కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తామని అడుగుతున్నారు.. అయితే మొక్కలు దొరకని పరిస్థితి కూడా ఏర్పడిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఉత్తమ రైతులందరినీ గుర్తించి, వారిని సన్మానించాలనే గొప్ప సంకల్పంతో ఈ కిసాన్ మహారాజా అవార్డ్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహక బృందానికి హరీష్ రావు అభినందనలు తెలిపారు. సాధారణంగా సినిమా యాక్టర్లను, రాజకీయ నాయకులను, వివిధ రంగాల్లో విజయాలు సాధించిన ప్రముఖులను సత్కరిస్తుంటారు.. కానీ రైతుల విషయానికి వచ్చేసరికి ఎందుకో చాలా తక్కువ సంస్థలు ముందుకొస్తుంటాయన్నారు. అయితే ఈరోజు ఈ



కిసాన్ మహారాజా అవార్డ్స్ కార్యక్రమాన్ని వైజ్ టీవీ చక్కగా ఏర్పాటు చేసిందని ప్రశంసించారు. ఏదో ఒక చిన్న హాల్లో కార్యక్రమం నిర్వహించకుండా ఆ పేరుకు తగ్గట్టుగా రైతులను అత్యంత ఘనంగా సన్మానించాలనే మంచి ఆలోచనతో ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చి అవార్డులు అందుకోబోతున్న రైతు సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. సమాజంలో రైతుకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అంటారు. అది మాటల్లోనే కాదు.. ఈరోజు రైతు లేకపోతే ఈ దేశానికి అన్నం లేదు.. ఇంత పెద్ద జనాభాకు, ఇన్ని కోట్ల మంది ప్రజలకు ఆహారాన్ని అందించడానికి ఆరుగాలం కష్టపడి, ఎండనక, వాననక, చలినక, రేయింబవళ్లు శ్రమించి మీరు పండించే పంటలే ఈ దేశ ప్రజల ఆకలిని తీరుస్తున్నాయి అని చెప్పారు. ఈరోజు అనేకమంది రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను, కొత్త మెళకువలు నేర్చుకొని ప్రభుత్వ సహకారం ఉన్నా లేకపోయినా అద్భుతంగా పంటలు పండిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రైతును సన్మానించుకోవడం అంటే మనల్ని మనమే సన్మానించుకోవడమే.. ఎందుకంటే రైతే ఈ దేశానికి వెన్నెముక అని చెప్పారు. మీరు చేస్తున్న మంచి వ్యవసాయ కార్యక్రమాలు పదిమందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

నేడు మన రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు ఎల్‌నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత, పంటలు ఎండిపోవడం వంటి సమస్యల గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వాలి.కానీ దురదృష్టవశాత్తు రేవంత్ ప్రభుత్వం కూడా భయపడుతున్నది.తాగడానికి నీళ్లు ఉండవు, పశువులు చనిపోతాయి, మనుషులు ఇబ్బందులు పడతారు, పంటలు ఎండిపోతాయి అని భయపెట్టడం ఒక ప్రభుత్వం చేయాల్సిన పని కాదు.ప్రభుత్వం ఎప్పుడైనా ప్రజలకు ధైర్యం ఇవ్వాలి. భరోసా ఇవ్వాలి. సమస్యకు పరిష్కార మార్గం చూపించాలి.కానీ మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు ఉన్న నీళ్లను కూడా ఎత్తిపోసుకోలేకపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో పంటలు నష్టపోయిన ఆ 25 లక్షల మంది రైతులను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుంది?వారికి ఎలాంటి సహాయం అందిస్తుంది?పంట నష్టపరిహారం ఏ విధంగా చెల్లిస్తుంది?రైతులకు ఎక్స్‌గ్రేషియా ఎలా అందిస్తుంది?ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.పక్కన మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో రైతులకు ఏ విధంగా సహాయం అందించాలి, ఎలాంటి పరిహారం ఇవ్వాలి అనే అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు, మన రాష్ట్రంలోని రైతులకు కూడా స్పష్టమైన భరోసా ఇవ్వాలి.కేసీఆర్ ఎంతో గొప్ప ఆలోచనతో రైతు బంధు పథకం తెచ్చారు.కానీ దురదృష్టమేంటంటే, ఇంకా మెరుగ్గా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తలేరు, రైతుబీమా ఆగిపోయింది, 24 గంటల విద్యుత్ కాస్తా ఆరేడు గంటలకు తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మార్పు, మార్పు అని చెప్పారు. కానీ ఈ రకమైన మార్పు రావడం గురించి మనమందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది. అవార్డు గ్రహీతలు ఇంకా ఇంకా ఎదగాలి. వ్యవసాయంలో మరిన్ని విజయాలు సాధించాలి. ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలి.ఈ సందర్భంగా నేను ఒక ముఖ్యమైన విషయం చెప్పాలనుకుంటున్నాను. డాక్టర్ కొడ

మహిళా సంఘాల బలోపేతానికి కృషి పేదల అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కొండభీమనపల్లిలో మహిళా సమాఖ్య భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, అక్టోబర్ 29. జెట్టి శంకర్ ప్రజా న్యూస్.

గ్రామాల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం, పేదల సొంతింటి కల సాకారం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు.

మహిళా సంఘాల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని, మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు

అనంతరం గిరిజానగర్ తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు భద్రతతోపాటు ఆత్మగౌరవాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు.



గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

రెండు గ్రామాల్లో ప్రజలతో మాట్లాడి విద్యుత్ సరఫరా, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులతో పాటు ఆలంపల్లి నర్సింహా, మారుపాకుల సురేష్ గౌడ్, లోకసాని శ్రీధర్ రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, కొన్రెడ్డి శ్రీను, నేనావత్ బుజ్జిభాయి హరిలాల్, వంగూరు రాజు గౌడ్, మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

– ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ

– మైనారిటీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, అక్టోబర్ 29, జెట్టి శంకర్. ప్రజా న్యూస్.

మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణం సాయిశివ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మైనారిటీ సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే సొంత నిధులతో ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్లు అందజేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మరోసారి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కుట్టు పనుల ద్వారా ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మసీదుల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని పేర్కొన్నారు.



కబరస్తాన్‌కు ప్రహరీ గోడ.. బజార్లలో సీసీ రోడ్లు

దేవరకొండ పట్టణంలోని ముస్లిం సోదరులకు చెందిన కబరస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణంలోని ముస్లిం బజార్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ఇంకా అవసరమైన ప్రాంతాల్లో కూడా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం బోధనకు చర్యలు

దేవరకొండ బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయినులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. మైనారిటీ విద్యార్థినులకు విద్యా అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తామని, వారి భవిష్యత్తుకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా సదుపాయాలను మెరుగుపరచడం, మౌలిక వసతులు అభివృద్ధి చేయడం వంటి అంశాల్లో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహమ్మద్ రయీస్, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, మహమ్మద్ నజీరోద్దీన్, అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడుపెనే బహిరంగ మల విసరన జ

అపవిత్రమవుతున్న రహదారి, తీవ్ర ఇబ్బందుల్లో స్థానికులు

చిలుకూరు అక్టోబర్ 29(ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)

పరిశుభ్రతపై ఎంతగా ప్రచారం జరుగుతున్నప్పటికీ చిలుకూరు మండల కేంద్రంలో పాత చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జేజే ఆర్ కాలనీ రహదారిపై బహిరంగ మల విసర్జన సమస్య తీవ్ర రూపం దాలుస్తుంది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో కొందరు వ్యక్తులు రోడ్డు పక్కనే మలవిసర్జన చేయడంతో ఈ ప్రాంతమంతా దుర్వాసనలో అపవిత్రంగా మారుతుంది. దీనివల్ల ఈ దారిన వెళ్లే పాదచారులు, వాహనదారులు ముక్కులు మూసుకొని ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లి చిన్న పిల్లలు వృద్ధులు ఈ దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అపరిశుభ్ర వాతావరణం వల్ల ఈ ప్రాంతంలో ఈగలు, దోమల తాకిడి పెరిగి, కలరా, టైపాడ్ వంటి అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానికులు మాట్లాడుతూ



ఈ రహదారి నుండే తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి మరియు పోలీస్ స్టేషన్ కు చుట్టుపక్కల ఉన్న ఐదు ఆరు గ్రామాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణీ స్త్రీలు రావటం జరుగుతుంది,ఈ సమీపంలో సరైన శౌచాలయాలు లేకపోవడం వల్లనే కొందరు ఇలా రోడ్డుపైకి వస్తున్నారని ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లారు, స్వేచ్ఛ భారత్ నినాదాలు కేవలం బోర్డులకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో అమలు



కావాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి, ఈ రోడ్డుపై నిఘా ఉంచాలని, బహిరంగంగా మలవిసర్జన చేసిన వారికి జరిమానాలు వేయించాలని డిమాండ్ చేస్తున్నారు, అలాగే ఈ ప్రాంతంలో తగినన్ని ప్రజా శౌచాలయాలు ఏర్పాటుచేసి, ప్రజల్లో అవగాహన పెంచాలని స్థానికులు కోరుతున్నారు..

ఆందోల్-జోగిపేటలో మౌలిక వసతుల పనుల వేగవంతం

: జోగిపేట-చింతకుంట రహదారి పునరుద్ధరణ ప్రారంభం..

కాలనీల సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

(ప్రజా న్యూస్ అక్టోబర్ 29: అందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)

ఆందోల్–జోగిపేట నియోజకవర్గ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. జోగిపేట మున్సిపాలిటీతో పాటు పరిసర మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న రహదారుల మరమ్మతులు, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించారు.

చింతకుంట రోడ్డు మరమ్మతులకు మోక్షం

జోగిపేట నుంచి చింతకుంట, డాకూర్ మీదుగా వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనంపై అధికారులు స్పందించారు. ఇప్పటికే మంజూరైన నిధులతో రోడ్డు పునరుద్ధరణ, గుంతల పూడ్చివేత పనులను తక్షణమే పట్టాలెక్కించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

కాలనీల్లో వసతుల కల్పన శ్మశానవాటికల ఆధునీకరణ

జోగిపేట పట్టణంలోని ఇందిరానగర్ కాలనీతో పాటు పలు వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరతను తీర్చేందుకు నిధులు వెచ్చించనున్నారు.

వైకుంఠ ధామాల అభివృద్ధి: ఇందిరానగర్ శ్మశానవాటిక ఆధునీకరణకు కేటాయించిన నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం, తాగునీరు, విద్యుద్దీపాల ఏర్పాటు పనులను వేగవంతం చేశారు.

డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థ: మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో అంతర్గత మురుగునీటి కాలువలు, మిషన్ భగీరథ పైప్‌లైన్ల లీకేజీల మరమ్మతులను పురపాలక సిబ్బంది ముమ్మరం చేశారు.

పారిశుద్ధ్య నిర్వహణ: వర్షాకాలం ముగింపు దశలో ఉండటంతో దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిరంతర బ్లీచింగ్, ఫాగింగ్ ప్రక్రియను చేపడుతున్నారు.

నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

ప్రజోపయోగ పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపాలు ఉండకూడదని, క్షేత్రస్థాయి ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షించాలని అధికారులు హెచ్చరించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే దిశగా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

నార్త్ సిటీ విద్యార్థుల ర్యాలీ.

నీటిని వృధాచేయరదు అంటూ సూరారం ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీ.

రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో

నీటిని వృథాగా పోకుండా చూసుకోవాలని తెలిపారు.

కుత్బుల్లాపూర్. అక్టోబర్.29 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

వర్షపు నీటిని కాపాడాలని ఇంకుడు గుంతలు తీయాలని, ఇంకుడు గుంత ఉంటేనే బోరు వేయడానికి అనుమతి ఇవ్వాలని,బోరు వేసేటప్పుడు వచ్చే నీరు బయట రాకూడదని నార్త్ సిటీ స్కూల్, కుత్బుల్లాపూర్,జోన్,సిఎంసి కార్పొరేషన్ మేడ్చల్ జిల్లా సూరారం లోని నార్త్ సిటీ విద్యార్థులు ర్యాలీ చేశారు.నీటిని వరద చేయరాదు అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి,రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ,బంధువులు వచ్చినప్పుడు చిన్న గ్లాసులో నీళ్లు ఇస్తామని కూర్చోండి.స్నానం చేస్తామని వేస్టెన్ కుండీలో నీళ్లు వృధా పోకుండా,అందులో ఒక లీటర్ నీళ్ల బాటిల్ నీళ్లు నింపి వేయాలని,స్టీల్ ప్లేట్లు కాకుండా గ్రామాల నుంచి ఇస్తరాకులు తెచ్చి అందులో భోజనం చేయాలని చిన్న జగ్గుతో కూర్చొని స్నానం చేయాలని,నీటిని పొదుపుగా వాడలని,భారీ ర్యాలీ నిర్వహించి నర్సిటీ స్కూల్ విద్యార్థులు సామాజిక పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో,విద్యార్థులు స్లోగన్ రవీందర్ ముదిరాజ్ సాక్షిగా విద్యార్థులు ప్రమాణం చేశారు. ఇంకుడు గుంతలు ఉంటేనే బ్యాంకులు రుణాలు ఇవ్వాలని, ప్లాట్లు ఇల్లు రిజిస్ట్రేషన్ చేయాలని, విద్యార్థులు డిమాండ్ చేయడం జరిగింది.భవిష్యత్తులో నీరు లేకపోతే మనుగడ సాధ్యం కాదని,ప్రతి వర్ష బొట్టును ఒరిసి పట్టుకోవాలని,నీటిని పొదుపుగా వాడాలని వీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించిన రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికులు ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారిని, పాఠశాల డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ పట్టణంలోని సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.

మిర్యాలగూడ, అక్టోబర్ 28 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ 29వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,29వ వార్డు కౌన్సిలర్ జావీద్,ఇతర కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డులో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి,ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ,రహదారులు మరియు ఇతర సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

ఉద్యోగ విరమణ కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం దారుణం.

– పాఠశాల బోధనా సమయాల్లో రిటైర్మెంట్ వేడుకలు, బలవంతపు వసూళ్లు.

– విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం – కే. బాబురామ్ నాయక్.

దేవరకొండ, అక్టోబర్ 29 ప్రజా న్యూస్.

రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ మరియు జాతీయ అధ్యక్షులు మాట్లాడుతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే, తమ స్వార్థం కోసం నిబంధనలను గాలికి వదిలి విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ & జాతీయ అధ్యక్షులు కే. బాబురామ్ నాయక్ తీవ్రంగా ఖండించారు. నేరేడుగొమ్ము మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి ఉద్యోగ విరమణ వేడుకల పేరుతో జరుగుతున్న అరాచకాలు, బలవంతపు వసూళ్ల పర్వంపై ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, పాఠశాల వేళల్లో చదువు చెప్పాల్సిన బడులను వేడుకల అడ్డాలుగా మార్చడం అత్యంత దుర్మార్గమని స్పష్టం చేశారు. ఒకవైపు ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, నేరేడుగొమ్ము మండలంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యా ప్రణాళికను, విద్యా హక్కు చట్టం నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను కూడా తరగతులకు దూరం చేసి ఇలాంటి సన్మాన సభలు నిర్వహించడం ఏమాత్రం మంచి పద్ధతి కాదు. బోధనా సమయాన్ని పూర్తిగా విద్యార్థుల చదువుకోసం కేటాయించాల్సింది పోయి, బడి వేళల్లో అందరినీ ఉత్సవాలకు తరలించడం ద్వారా విద్యార్థుల ప్రాథమిక హక్కులను మరియు భవిష్యత్తును కాలరాయడమే అవుతుంది. విద్యను అందించాల్సిన దేవాలయాలు లాంటి బడులను వ్యక్తిగత సన్మానాలకు వేదికలుగా మలచడం విద్యా వ్యవస్థకే తీరని కళంకం.ఇది కేవలం సన్మాన వేడుక మాత్రమే కాకుండా, కిందిస్థాయి ఉపాధ్యాయులపై జరుగుతున్న తీవ్రమైన ఆర్థిక దోపిడీ అని ఆయన విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి బలవంతంగా వసూళ్లకు పాల్పడుతూ.. ప్రాథమిక పాఠశాలల నుండి వెయ్యి రూపాయలు (ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ఈ బలవంతపు వసూళ్ల డబ్బులు జమ చేయడం గమనించదగిన విషయం), ప్రాథమికోన్నత పాఠశాలల నుండి పదిహేను వందల రూపాయలు, ఉన్నత పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల నుండి రెండు వేల రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ పాఠశాల నుండి బియ్యం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నుండి చికెన్ రూపంలో వసూళ్లు చేయడం చూస్తుంటే ఇక్కడ చట్టాలు నడుస్తున్నాయా లేక అధికారుల దౌర్జన్యాలు నడుస్తున్నాయా అనే తీవ్రమైన సందేహం కలుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఈ విధంగా వేధింపులకు గురిచేసి వసూళ్లు చేయడం సేవా నిబంధనల ప్రకారం నేరం మరియు అవినీతి నిరోధక చట్టం కిందకు వస్తుంది.సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులు ఇటువంటి అక్రమాలకు పాల్పడటాన్ని మా సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి పద్ధతులు ఏమాత్రం మంచివి కావు, వ్యవస్థను నాశనం చేసే ఇలాంటి అధికారులను ఉపేక్షించడం వల్ల భవిష్యత్తు తరాల విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి వెళ్తాయి. కాబట్టి, ప్రభుత్వం మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి.. పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిబంధనలకు విరుద్ధంగా సన్మాన సభలు నిర్వహించి, ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఖాతాలో డబ్బులు జమ చేయిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడిన మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ బలవంతపు వసూళ్లు, బ్యాంకు ఖాతాల లావాదేవీలు మరియు సరుకుల సేకరణపై జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ అక్రమ తంతును మరియు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న తీరును మార్చుకోకపోతే, బాధితులైన ఉపాధ్యాయులను కలుసుకొని, మా సొసైటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజాస్వామ్యయుత మరియు చట్టపరమైన ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు..



సింగూర్ నీటి నిర్వహణ నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు..

నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

ఎల్‌నినో ప్రభావంతో ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్‌తో చర్చించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సింగూర్ ప్రాజెక్టు నీటి నిర్వహణలో ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి కొరత నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ బోర్ల నుంచి బీర్ ఫ్యాక్టరీలకు నీటి సరఫరా జరుగుతున్న అంశంపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.హనుమాన్ నగర్, చేర్యాల, ఆరుట్ల, బ్యాతల్ గ్రామాల్లో పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలని, అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సమర్పించిన 823 ప్రతిపాదనల్లో 207 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని, మిగిలిన 616 ఇళ్లను కూడా మంజూరు చేయాలని కోరారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను త్వరగా పంపిణీ చేయాలని, తొమ్మిది ఎస్సీ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.బొబ్బిలిగామ, ఏటిగడ్డ సంఘం, మాలపాడు సహా పలు గ్రామాల రహదారులు దెబ్బతిన్నందున తక్షణమే వెట్‌మిక్స్‌తో మరమ్మతులు చేపట్టాలని కోరారు. సంగారెడ్డిమదీనాగూడ జాతీయ రహదారి పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతోపాటు గత ఏడాదికి సంబంధించిన సన్న వడ్ల బోనస్ రూ.500 బకాయిలను చెల్లించాలని కోరారు.అలాగే వి.బి.–జి. రామ్‌జీ పథకం కింద గ్రామీణ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.



గంగకత్వ పనులు రైతులను దృష్టిలో పెట్టుకొని చేయండి..

కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకొని చేయకండి

– ఇరిగేషన్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి

– గంగకత్వకు పూర్వ వైభవం వచ్చేలా పనులు పూర్తి చేయాలి

– 11గ్రామాల్లోని రైతులకు ప్రయోజనం దక్కడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళండి

– రైతుల నుంచి ఇంకా ఏమైనా విజ్ఞప్తులు వస్తే.. వాటినీ పరిగణలోకి తీసుకోండి

– ప్రాజెక్ట్ డిజైన్ ప్రకారం సాధ్యమైనంత పూడిక తీసి.. నీటి నిల్వ పెరిగేలా చూడండి



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

రైతులను దృష్టిలో పెట్టుకుని గంగకత్వ పనులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకొని చేయవద్దని జగ్గారెడ్డి అన్నారు. రూ. 37కోట్లు తీసుకొచ్చి.. గంగకత్వ ఆధునీకరణ పనులు మొదలు పెట్టనున్న నేపథ్యంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి జగ్గారెడ్డి గంగకత్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు మేలు జరిగేలా చూడటమే లక్ష్యంగా పనులు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకొని పనులు చేయవద్దన్నారు. ఈ పనులన్నీ పూర్తి అయితే 3,300ఎకరాల్లో ఆయకట్టుకు ప్రయోజనం దక్కుతుందన్నారు.

రాహుల్ సభకు సంగారెడ్డి నుంచి ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కార్యకర్తల బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జగ్గారెడ్డి

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో బయలుదేరారు. సంగారెడ్డి ఐబీ వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు.సదాశివపేట మండలం నుంచి సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిద్దన్న, శ్రీనివాస్ యాదవ్‌లతో కలిపి మొత్తం 46 మంది బయలుదేరారు. కొండాపూర్ మండలం నుంచి ఆత్మ చైర్మన్ ప్రభు, నాయకులు నర్సింహారెడ్డి, మల్లారెడ్డిలతో కలిపి 26 మంది ఢిల్లీ పయనమయ్యారు.నిర్మల జగ్గారెడ్డి, భరత్ సాయిరెడ్డిలతో సహా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి మొత్తం 150 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సభకు హాజరుకానున్నారు. బస్సుల ప్రారంభ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, బబ్బు తదితరులు పాల్గొన్నారు.






అందోల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఎంక్వయిరీ డ్రామా ఎన్నిసార్లు.

– నాన్ లోకల్ లబ్ధిదారులకు

ఏ రకంగా డబ్బులు బెడ్ రూమ్ మంజూరు చేశారు.

– భూస్వాములకు , సొంత బిల్డింగ్ లో ఉన్న వాళ్లకు ఎలా ఇచ్చారు.

– వివిధ మండలాల వారు డబల్ బెడ్ రూమ్ ఎలా కేటాయించారు.



ప్రజా న్యూస్ అక్టోబర్ 29అందోల్ (ప్రతినిధి మొహమ్మద్ అబేద్)

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అందోల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఎన్నిసార్లు ఎంక్వయిరీ చేస్తారు. మీరు కేటాయించిన ఇండ్లలో ఎంతమంది లబ్ధిదారులు స్థిర నివాసం ఉంటున్నారు. ఇందులో ఎంతమందికీ కిరాయికి ఉంటున్నారు. మీ ఎంక్వైరీలో ఇవేవి మెరుగు చూడలేదా. మీ నిజమైన ఎంక్వైరీ ఎందుకు తేలెందుకు ఎంత సమయం పడుతుంది . చిత్తశుద్ధి ఉంటే నిజమైన లబ్ధిదారునికి అధికార పూర్వకంగా వాళ్లను గుర్తించి వాళ్లకు డబల్ బెడ్ రూమ్ కేటాయించండి. నిజమైన న్యాయం చేయగలరు అని ఆందోల్ గ్రామ నిరుపేద కుటుంబాలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు..

పార్టీ శ్రేణులు ప్రతి పట్టభద్రులను ఓటు అడగండి మండల పార్టీ అధ్యక్షులు జానయ్య

త్రిపురారం మండలం అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్వర్క్ రిపోర్టర్ గాసిరాం

నాగార్జున సాగర్ శాసనసభ్యులు గౌ : శ్రీ కుందూరు జై వీర్ రెడ్డి గారి ఆదేశానుసారం, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహనా,కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని గెలిపించుటకు ఈ రోజు 29-10-2026 న సత్యనారాయణ పురం, నీలాయి గూడెం, అంజనపల్లి, కాపువారిగూడెం గ్రామాల లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,గొపగాని శ్రీనివాస్, మాజీ జుఖ్ఖెం చైర్మన్ అనుముల అనంత రెడ్డి,ఆవిరండ్ల వీరయ్య, సలికంటి బాల కృష్ణ ,శ్యామ్ సుందర్ రెడ్డి,బంక్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శకుంతలమ్మ,దానవత్ ధర్మనాయక్, పద్మ,గౌంస్య,బాల సైదిరెడ్డి, హనుమయ్య, ఆరూరి సైదులు,చాగంటి సత్యం,రేపాలా నాగయ్య,పద్మ వెంకటేశ్వర్లు,సత్యనారాయణ, రమేష్,వప్రం, వంగూరి సత్యం,గడ్డంకోటయ్య, జక్కుల గిరి, గణేష్, మడుపు వీరయ్య, వంగూరి కొండల్, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రావు, గుడిపాటి వాసు, వంగాల మోహన్ రెడ్డి, జయ కృష్ణ, రమణ, పెద్ద మల్లారెడ్డి, వెంకన్న,ఎర్రగొర్ల లింగరావు, వంగూరి సైదయ్య, మడుపు శ్రీను, వేముల వెంకటేశ్వర్లు,మరియు పట్టభద్రులు, కార్యకర్తలు, అధిక సంఖ్య లో పాల్గొని రాబోయే పట్టభద్రుల ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తామని తెలియచేసినారు.



బాలల భద్రతపై న్యాయ అవగాహన కార్యక్రమాలు



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య గురువారం కొండాపూర్‌లోని ZPHS, KGBV పాఠశాలల్లో బాలల భద్రతపై న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, లైంగిక వేధింపుల నివారణ, వ్యక్తిగత భద్రత, ఆన్‌లైన్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైన బాలలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు న్యాయశాఖ, పోలీసుశాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రుల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ సోమేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి ఆచూకీ తెలపండి...



విశాఖపట్నం, అక్టోబర్ 29 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్,,పీ.ఎం.నాయుడు

గాజువాక పోలీస్ స్టేషన్ క్రైమ్ నం. 389/2025.
పేరు: ఎస్.కె. అక్బర్, వయస్సు 39 సంవత్సరాలు.
నివాసం: చంద్రనగర్, గోపాలపట్నం.
గుర్తులు: ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు, తెలుపు ఛాయ.
దుస్తులు: ప్యాంటు, షర్టు.
ఆటోనగర్‌లోని వి-స్మార్ట్ టూ వీలర్ షోరూంలో పనిచేసే అక్బర్ 08-08-2025 తేదీన ఉదయం 11 గంటల సమయంలో వెళ్లిపోయి, అప్పటి నుంచి కనిపించడం లేదు.
ఈ కేసును గాజువాక పోలీసులు నమోదు చేయగా, హెడ్ కానిస్టేబుల్ బి.వి. రమణ దర్యాప్తు చేస్తున్నారు.
సంప్రదించవలసిన నంబర్లు:
1. 8712489008
2. 9866816938 (హెడ్ కానిస్టేబుల్ బి.వి. రమణ. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు వెంటనే సమాచారం అందించగలరు. దయచేసి అన్ని వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయండి.

రూ.3.13 కోట్లతో చేపడుతున్న రోడ్డు పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 29 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):
ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వాసవి శివనగర్ మరియు వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో రూ.3 కోట్ల 13 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన రహదారులు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన విశాఖ పోలీసులు...



విశాఖపట్నం, అక్టోబర్ 29: ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం.నాయుడు.

డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్., కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సంస్థల (జీవీఎంసీ) ఎన్నికలు నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ దృష్ట్యా "కార్డన్ & సెర్చ్" ఆపరేషన్ నిర్వహించి,ప్రతి ఇంటిని, షాపులను నిశితంగా తనిఖీ చేసి, సరియైన ధృవపత్రాలు లేని 02 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడమైనది.

అత్యవసర సేవలు తో పాటు నవజాత శిశువులకు కూడా ప్రత్యేక చికిత్స

– నెలలు నిండకుండానే పుట్టిన శిశువులకు అత్యాధునిక వైద్య సేవలు
– యశోదా హాస్పిటల్స్‌లో అందుబాటులోకి లెవల్-III నియోనాటాలజీ సేవలు

దేవరకొండ , అక్టోబర్ 29. ప్రజా న్యూస్.

నెలలు నిండకముందే జన్మించిన శిశువులు, తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులు, పుట్టిన వెంటనే తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే నవజాత శిశువులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు యశోదా హాస్పిటల్స్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది అని పీడియాట్రిషన్ డాక్టర్ ప్రశాంత్ బాబు దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మలక్‌పేటలోని యశోదా హాస్పిటల్స్‌లో లెవల్-××× నియోనాటాలజీ సేవల ద్వారా నవజాత శిశువులకు సమగ్ర వైద్య సంరక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.

నవజాత శిశువులకు ప్రత్యేక సంరక్షణ

నెలలు నిండకముందే పుట్టడం, తక్కువ జనన బరువు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఇన్ఫెక్షన్లు, ఇతర ఆరోగ్య సమస్యలు నవజాత శిశువులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో శిశువులకు తక్షణ వైద్య సహాయం, నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చికిత్స



అవసరమవుతుంది అన్నారు.ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక వైద్య పరికరాలు, ప్రత్యేక చికిత్సా సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

అత్యాధునిక వైద్య సదుపాయాలు

లెవల్-III నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైన శ్వాస సహాయం అందించడం, ఇన్ఫెక్షన్ల నియంత్రణ, పోషకాహార నిర్వహణ, తక్కువ బరువుతో జన్మించిన శిశువుల ప్రత్యేక సంరక్షణ వంటి సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. శిశువుల పరిస్థితిని బట్టి వైద్య చికిత్స అందిస్తూ, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన అవసరం

నవజాత శిశువుల సంరక్షణలో వైద్య చికిత్సతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కూడా కీలకమని వైద్యులు సూచిస్తున్నారు. శిశువుల ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, పరిశుభ్రత, ఇన్ఫెక్షన్ల నివారణ, ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేయడం అవసరమని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో యశోదా హాస్పిటల్స్ మలక్‌పేటలోని కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, నియోనాటాలజిస్ట్ డాక్టర్ బి. ప్రశాంత్ బాబు,డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఏవీపీ శ్రీనివాస్ చిదుర పాల్గొన్నారు.
మరిన్ని వివరాలకు:
ఎ. వాసుకిరణ్ రెడ్డిని 97057 71230, 99499 98378 నంబర్లలో సంప్రదించవచ్చు అని తెలిపారు.

హుజూర్‌నగర్ బైపాస్ వద్ద హెచ్చరిక బోర్డులు ఎక్కడ?

– లింగగిరి రోడ్డులో వెలగని వీధి దీపాలు.. ప్రమాదాలకు ఆహ్వానం!
– చలాన్లు వేయడమే కాదు.. ముందస్తు భద్రతా చర్యలూ తీసుకోవాలి!

హుజూర్‌నగర్ మండలం, అక్టోబర్ 29, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్,జిల్లా ప్రతినిధి :
హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డు బైపాస్ వద్ద ఈద్గా ఎదురుగా వీధి దీపాలు వెలగకపోవడం, భారీ వాహనాల దారి మళ్లింపునకు అవసరమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం వాహనదారులకు సమస్యగా మారుతోంది. పట్టణానికి వెలుపలుగా వెళ్లేందుకు బైపాస్ మార్గం ఉన్నప్పటికీ, రాత్రివేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో ఆ రహదారి సాధారణంగా పట్టణంలోకి వెళ్లే మార్గంలా కనిపించే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా లారీలు, ఇతర భారీ వాహనాలు బైపాస్ వద్ద మలుపులు తిరిగే సమయంలో ముందస్తు సూచనలు కనిపించకపోతే పొరపాటున పట్టణంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి పట్టణంలోకి వచ్చిన భారీ వాహనాలకు పోలీసులు చలాన్లు విధించడం తమ విధి నిర్వహణలో భాగమే అయినప్పటికీ, వాహనాలు పట్టణంలోకి రాకుండా ముందుగానే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం కూడా అంతే ముఖ్యమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. బైపాస్ ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది, భారీ వాహనాలు ఏ మార్గంలో వెళ్లాలి, పట్టణంలోకి ప్రవేశించకుండా ఏ దారిని అనుసరించాలి అనే వివరాలు స్పష్టంగా తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేస్తే వాహనదారులకు





ముందుగానే అవగాహన కలుగుతుంది. దీంతో అనవసరమైన గందరగోళం తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల అవకాశాలను కూడా తగ్గించవచ్చు. లింగగిరి రోడ్డు బైపాస్ వద్ద రాత్రివేళల్లో వెలగని వీధి దీపాలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిశీలించి మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా పోలీసు శాఖ, సంబంధిత రహదారి అధికారుల సమన్వయంతో భారీ వాహనాల దారి మళ్లింపునకు స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సూచికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. చీకటిలో రహదారి స్పష్టంగా కనిపించకపోవడం, దారి సూచనలు లేకపోవడం వల్ల వాహనదారులు పొరపాట్లు చేసే పరిస్థితి ఏర్పడితే, ఆ సమస్యను ముందుగానే పరిష్కరించడం అధికారుల బాధ్యతగా భావించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనలు పాటించేందుకు అవసరమైన సూచనలు కూడా అందుబాటులో ఉంచాలి. పోలీసు సిబ్బంది, మున్సిపల్ అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని, లింగగిరి రోడ్డు బైపాస్ వద్ద వెలుతురు, హెచ్చరిక బోర్డుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటేనే రహదారి భద్రత మెరుగుపడుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

తునిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా దాడిశెట్టి రాజా ప్రచారం

– 26వ వార్డు గవరపేట శివాలయం ప్రాంతంలో ఇంటింటి ప్రచారం..
అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి





తుని, అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
తుని పట్టణంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
పట్టణంలోని 26వ వార్డు గవరపేట శివాలయం ప్రాంతంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి పిట్ల రామ తులసి, 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని దాడి లక్ష్మిరమ, 22వ వార్డు అభ్యర్థి కొండా ఉమాతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ప్రచారానికి వచ్చిన దాడిశెట్టి రాజాకు స్థానికులు స్వాగతం పలికారు. నుదుట తిలకం దిద్ది, హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మూడు రోజులపాటు గృహనిర్బంధంలో ఉండటం, తుపాను ప్రభావం కారణంగా తుని పురపాలక సంఘం పరిధిలోని 36 వార్డుల్లో కొంతమంది ఓటర్ల ఇళ్లకు వెళ్లలేకపోయానని దాడిశెట్టి రాజా తెలిపారు. ఈ పరిస్థితిని ఓటర్లు అర్థం చేసుకోవాలని కోరారు. తనను కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్న ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు పనిచేస్తారని పేర్కొంటూ, మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి పిట్ల రామ తులసితో పాటు 36 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుని ప్రాంత అభివృద్ధికి సహకరించేలా అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

జై శ్రీ రామ్ నాయీ బ్రాహ్మణ సేవ సంగమ్ చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్

ఉప్పల భీమ్రావు నాయీ బ్రాహ్మణ వ్యవస్థాపక అధ్యక్షులు. ఎమ్మార్ కట్స్ మెన్స్ సెలూన్ ప్రారంభోత్సవం

కుత్బుల్లాపూర్. అక్టోబర్.29 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ గ్రీన్ హిల్స్ కాలనీ లో
మంగళీ నరేష్, తన కుల వృత్తి జీవనోపాధిగా వ్యాపారాన్ని నిర్మించుకుంటుంటే,
అధికార నాయీ బ్రాహ్మణ దుర్వినియోగాన్ని అరికట్టి ఒక సాధారణ మంగళీ నరేష్ కి
హైకోర్టు అనుమతులతో ధర్మం గెలిచింది,బహదురుపల్లి డబల్ బెడ్ రూమ్ చౌరస్తాకి అతి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న మంగళి నరేష్, యం ఆర్ .కట్స్ మేన్స్ సెలూన్ , ప్రారంభించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.జై శ్రీ రామ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చీఫ్ సెక్రటరీ,వి.ఎస్.ఆర్.వెంకట్ నాయీ , ఉప్పల భీమ్రావు నాయీ బ్రాహ్మణ వ్యవస్థాపక అధ్యక్షులు, చిత్తరమ్మ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి,ఏ.ఎస్.ఆర్.రాజు నాయీ, హరీష్ నాయీ,పయ్యావుల నరేష్ నాయీ,స్వప్న సెలూన్ ఆనందు నాయీ, మణికంఠ నాయీ కామారెడ్డి మాందాపూర్ నాయి బ్రాహ్మణ సీనియర్ నాయకులు సిద్దయ్య నాయీ,నూతనంగా ఏర్పాటు చేసిన.యం ఆర్.కట్స్ మేన్స్ సెలూన్ ,ప్రారంభించిన సందర్భంగా జై శ్రీ రామ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం.చీఫ్ సెక్రటరీ,వి.ఎస్.ఆర్.వెంకట్, మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ పై కాకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం మంచి విషయమన్నారు.నేటి రోజులలో కేశాలంకరణకు



ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని కస్టమర్ వినియోగదారులకు అన్ని రకాల సెలూన్ సేవలను అందిస్తూ దిన దిన మీ వ్యాపారం అభివృద్ధి చెందాలి అంటూ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెలూన్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

సత్యవరంలో జడ్పీటీసీ అభ్యర్థి చిక్కాల పద్మ రాజేశ్వరి ప్రచారం

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి.. ప్రచారంలో పాల్గొన్న స్థానిక నాయకులు

పాయకరావుపేట(సత్యవరం), అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పాయకరావుపేట జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిక్కాల పద్మ రాజేశ్వరి తరఫున సత్యవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె చిక్కాల రామారావు సతీమణి. చిక్కాల రామారావు రాష్ట్ర కార్యదర్శిగా, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు. పద్మ రాజేశ్వరి ఎం.కాం పూర్తి చేశారు. గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యగదాసు శ్రీదేవి శేఖర్‌తో పాటు



సఖిలేటి దొర, కుంద్రపు శ్రీను, ఉప్పాడ సత్తిబాబు, పిల్లా శేఖర్, కొంతం వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి చిక్కాల పద్మ



రాజేశ్వరిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న వారు ఓటర్లను కోరారు.

హుజూర్‌నగర్‌లో మున్సిపల్ ఆస్తి రిజిస్ట్రేషన్‌పై కలెక్టర్ కొరడా!

192 చదరపు గజాల స్థలంపై వివాదం.. అధికారులపై చర్యలకు ఆదేశాలు

క్రిమినల్ ఫిర్యాదు, 15 రోజుల్లో విచారణ నివేదిక.. జిల్లావ్యాప్తంగా మున్సిపల్ ఆస్తుల పరిశీలన

హుజూర్‌నగర్ మండలం, అక్టోబర్ 29, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి చెందిన ఆస్తిని ప్రైవేట్ వ్యక్తుల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కీలక చర్యలకు ఆదేశించారు. సుమారు 192 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న మున్సిపల్ బావి, దాని పక్కన ఉన్న స్థలానికి సంబంధించి మున్సిపల్ ఆస్తి పన్ను రికార్డులను అక్రమంగా సృష్టించి, వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు. హుజూర్‌నగర్ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ సమర్పించిన నివేదికలను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో పనిచేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ రెవెన్యూ ఆఫీసర్/రెవెన్యూ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ పాత్రపై చర్యలు తీసుకోవాలని, వారు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నా సంబంధిత శాఖల ద్వారా



అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో సంబంధిత అవుట్‌సోర్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను తొలగించినట్లు పేర్కొన్నారు. వివాదాస్పద స్థలాన్ని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భూమి యాజమాన్యం, విస్తీర్ణం, హద్దులను నిర్ధారించి రికార్డులను చట్టప్రకారం సరిచేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసరించిన విధానాలపై సంబంధిత సబ్ రిజిస్ట్రార్ నుంచి నివేదిక తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఆస్తుల రికార్డులను మోసపూరితంగా సృష్టించడం, దుర్వినియోగం చేయడం లేదా అక్రమ లావాదేవీల్లో ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. అంతటితో ఆగకుండా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో ఉన్న భూములు, బావులు, రహదారులు, ప్రజా స్థలాలు, ఇతర ప్రభుత్వ ఆస్తులపైనా ఇలాంటి అక్రమాలు జరిగాయా అనే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. సూర్యాపేట అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు/రెవెన్యూ) సమగ్ర విచారణ చేపట్టి 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, మున్సిపల్ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావులేకుండా వ్యవహరించాలని, విచారణలో అక్రమాలు రుజువైతే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకునేలా తదుపరి ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో విచారణ పూర్తయి వాస్తవాలు వెలుగులోకి రావడంతో పాటు మున్సిపల్ ఆస్తికి సంబంధించిన రికార్డులు చట్టబద్ధంగా పరిష్కారం కావడంపై స్థానికంగా ప్రాధాన్యత నెలకొంది.

గిరిజన గళంతండా నిద్ర యాత్రకు హుజూర్‌నగర్‌లో స్వాగతం పలకండి

– చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి.. నగేష్ రాథోడ్ డిమాండ్

– గిరిజన హక్కుల సాధన కోసం ఉద్యమం.. యాత్రను విజయవంతం చేయాలని పిలుపు

హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 29, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

గిరిజనుల హక్కుల సాధన, చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ హామీల అమలు లక్ష్యంగా భద్రాచలం నుంచి అక్టోబర్ 28న ప్రారంభమైన 'గిరిజన గళంతండా నిద్ర' కార్యక్రమం అక్టోబర్ 30న హుజూర్‌నగర్‌కు చేరుకోనుంది. ఈ యాత్రను విజయవంతం చేయాలని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది నగేష్ రాథోడ్ గిరిజన నాయకులు, లంబాడి సోదరులు, మేధావులకు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయనతో పాటు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ, చేవెళ్ల గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గిరిజనుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. గిరిజనుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించడం, తండాల అభివృద్ధి, బంజారా సమాజానికి సముచిత గౌరవం సాధించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌కు చేరుకునే యాత్రకు గిరిజన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సాదర



స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగేష్ రాథోడ్, వెంకట్రామ్ నాయక్, యువజన విభాగం కన్వీనర్ బీటెక్ సైదా నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ కాలనీల సర్వతో ముఖాభివృద్ధికై రాజీలేని కృషిని కొనసాగిస్తాం
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 29 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):



కాప్రా సర్కిల్ పరిధిలోని కాలనీ లలో పాత భూగర్భ మురుగు నీటి పైప్ లైన్ల స్థానంలో కొత్తగా భూగర్భ మురుగునీటి కాలువల తో పాటుగా సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.సర్కిల్ పరిధిలోని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల విషయమై గురువారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.శివ సాయి నగర్ లో మురుగునీటి, మంచినీటి పైప్లైన్ల నిర్మాణం సంబంధించి మెజర్మెంట్లు సిద్ధం చేయాలని జలమండలి ఉన్నతాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీల కుటుంబాలు, మహిళలు, సంక్షేమ సంఘాల ప్రతి విధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది: యనమల దివ్య

తుని నియోజకవర్గంలో రూ.162.48 లక్షల నష్టం..

1,245 హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు



తుని, అక్టోబర్ 29 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
అర్నబ్ తుపాను కారణంగా తుని నియోజకవర్గంలో జరిగిన నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్యకు అందజేశారు. తుపాను బాధితులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఆమె తెలిపారు. భారీ వర్షాల వల్ల వ్యవసాయం, మత్స్య, ఆక్వా రంగాలతో పాటు ఇళ్లు, విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. సముద్ర అలల ప్రభావంతో మత్స్యకారులకు చెందిన 68 బోట్లు దెబ్బతిన్నాయని, దీంతో రూ.85 లక్షల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారని యనమల దివ్య తెలిపారు. అలాగే 120 వలలు కొట్టుకుపోవడంతో మత్స్యకారులకు రూ.36 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. తుపాను ప్రభావం ఆక్వా రంగంపైనా పడిందని ఆమె పేర్కొన్నారు. ఈ రంగానికి చెందిన 30 యూనిట్లు దెబ్బతినడంతో రూ.38 లక్షల నష్టం జరిగినట్లు తెలిపారు. మరోవైపు, ఎనిమిది చెరువులకు గండ్లు పడటంతో రూ.3.48 లక్షల నష్టం సంభవించినట్లు వివరించారు. మొత్తం మీద 226 యూనిట్లకు సంబంధించి రూ.162.48 లక్షల నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారని చెప్పారు. భారీ వర్షాల కారణంగా 1,245 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. మొత్తం 835 మంది రైతులకు చెందిన పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇందులో 35 హెక్టార్లలో పత్తి, 26 హెక్టార్లలో అరటి పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. వర్షాల ప్రభావంతో ఏపీఈపీడీసీఎల్‌కు చెందిన 30 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని యనమల దివ్య పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టి సరఫరాను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. భారీ వర్షాలకు 17 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఆమె వివరించారు.

హుజూర్‌నగర్ నడిబొడ్డున గుంతల రాజ్యం..
అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం!

ప్రభుత్వ వైద్యశాల ఎదుటే ప్రమాదకర గుంతలు..

అంబులెన్స్‌లకు అడ్డంకులైతే బాధ్యత ఎవరిది?

పొట్టి శ్రీరాములు సెంటర్‌లోనూ ఇదే దుస్థితి.. ప్రమాదం జరిగాకే మేల్కొంటారా?



హుజూర్‌నగర్ పట్టణం,అక్టోబర్ 29, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారులపై గుంతలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వైద్యశాల ఎదుట, రద్దీగా ఉండే పొట్టి శ్రీరాములు సెంటర్‌లో రోడ్ల దుస్థితి ఆందోళన కలిగిస్తోంది. అత్యవసర సమయంలో అంబులెన్స్‌ల రాకపోకలకు ఇబ్బందులు ఎదురైతే బాధ్యత ఎవరిది? ప్రజలు ప్రమాదాల బారిన పడిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? ట్రాఫిక్ రద్దీతో నిత్యం రాకపోకలు సాగించే ఈ ప్రాంతాల్లో వెంటనే గుంతలను పూడ్చి రహదారులకు మరమ్మతులు చేపట్టాలి. ప్రజల భద్రతపై నిర్లక్ష్యం వీడి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

హుజూర్‌నగర్ అగ్రికల్చర్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు..
ఎస్ఐ బి. హనుమాన్ నాయక్ హెచ్చరిక
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదు..
ర్యాగింగ్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 29, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :



హుజూర్‌నగర్ పట్టణంలోని అగ్రికల్చర్ కాలేజీలో గురువారం యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఎస్ఐ బి. హనుమాన్ నాయక్ మాట్లాడుతూ, కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లను వేధించడం, భయపెట్టడం, ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు పరస్పర గౌరవంతో మెలుగుతూ, కళాశాలలో స్నేహపూర్వకమైన విద్యా వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ చదువు, లక్ష్యాలపై దృష్టి సారించాలని తెలిపారు. ర్యాగింగ్ రహిత, మాదకద్రవ్య రహిత విద్యాసంస్థల నిర్మాణంలో విద్యార్థులు, అధ్యాపకులు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఏవైనా వేధింపులు లేదా డ్రగ్స్ సంబంధిత ఘటనలు ఎదురైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగయ్య, ప్రొఫెసర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.